# నీకూ నాకూ ఒకడే హీరో

## జీడిగుంట రామచంద్రమూర్తి

ఇరవై ఏళ్ళతర్వాత రేవతి మళ్లీ ఇండియాకు వచ్చింది?

అయితే అప్పటికీ—ఇప్పటికీ ఒక్కటే తేడా?

అపుడు తన భర్త రాబర్ట్‌తో వెళ్ళింది...ఇపుడు తన కూతురు 'డాలీ' తో వచ్చింది..

తన జీవితంలో మళ్లీ ఇండియా రావాల్సివస్తుందని రేవతి ఎప్పుడూ అనుకోలేదు..కానీ అనుకోకుండానే, ఇప్పుడిలా రాకతప్పింది కాదు...

డాలీ తో వచ్చింది..డాలీ భవిష్యత్తుకోసం వచ్చింది. తన ఏకైక సంతానం డాలీ...? తన కలలకు ప్రతిరూపంగా, తన ఆశలకు వారసురాలిగా 'డాలీ' ని పెంచుకుంది..

డాలీ తన కడుపున పడకపోతే—రేవతి అసలు అమెరికా వెళ్లేది కాదు. డాలి పుట్టివుండకపోతే తాను ఇక్కడికి మళ్లీ వచ్చి వుండేదికాదు. అందుకు కారణం కూడా లేకపోలేదు..

తనకంటూ ఇక్కడ ఏమిలేదు. తన వాళ్ళంటూ ఈ దేశంలో ఎవ్వరూలేరు.

కానీ....

ఇరవై ఏళ్ళ క్రితం—తాను అమెరికా వెళ్ళకముందు తెనాలి దగ్గర ఓ పల్లెటూళ్లో—తనదంటూ చెప్పుకునేటందుకు శిధిలావస్థకొచ్చిన ఓ పెంకుటిల్లుండేది. ఆ ఇంట్లో విరిగిపోయిన నులకమంచం మీద—పక్షవాతంతో పడిపోయిన కన్నతల్లి వుండేది..ఆవిడ ప్రాణాల్ని నిలబెట్ట వలసిన బాధ్యత కూడా రేవతికే వుండేది...

అప్పట్లో తనకు పాతికేళ్ళ వయసుండేది?...

అపురూపమైన రూపలావణ్యాలు లేకపోయినా— ఆమె ప్రమేయం లేకుండా వచ్చిపడిన వయస్సూ— ఆవయసు తెచ్చి పెట్టిన అందాలూ—ఆమెకు ఆకర్షణ నిచ్చేవి?

ఆ ఆకర్షణే—అనుకోకుండా ఆమెను రంగస్థలనటిగా తీర్చిదిద్దింది. నాటకరంగం ఆమె జీవనోపాధికి ఆలంబనమైంది. రంగస్థలనటిగా ఆమెకు ఓ ఉనికి ఏర్పడింది.. ఆదా చేసుకునేటంత ఆదాయం లేకపోయినా—సాదాగా బ్రతకటానికీ—ఆకలి చల్లార్చుకోటానికీ సరిపోయేది?

అభినందన పరంపరలూ...కరతాళధ్వనులూ..... ఉత్తమనటి సత్కారాలూ...ఇవన్నీఆమెలో క్రమేపీ కొత్త ఆశల్ని చిగురింపచేశాయి...

ఎవరో అన్నట్టు 'ఆశ' అనేది మోహపాశమే కావచ్చు..కానీ జీవితం అవతలి తీరం చేరేవరకూ అది మనల్ని తనవెంట తీసుకు వెడుతూనే వుంటుంది.

ఆ 'ఆశే' రేవతిని రెచ్చగొట్టింది...

"తను సినీమాల్లో ఎందుకు నటించకూడదూ!

అద్దంముందుకూర్చుని—ముఖానికి రంగు వేసుకుంటున్నపుడల్లా అదే ఆలోచన ఆమె మనసులోంచి పెల్లుబికి—కళ్ళల్లో కదలాడేది.

ఓ రోజున—

ఆరోజు కాస్తారానే వచ్చింది?

రవీంద్రభారతిలో జరుగుతున్న నాటకోత్సవాలకు ముఖ్య అతిధిగా వచ్చిన ఓ ప్రముఖ దర్శక నిర్మాత— స్టేజి మీద రేవతి పాత్రపోషణ చూశాడు..నిండు మనసుతో ఆశీర్వదించాడు..నిజాయతీ తో ఆమెకు తన సినీమాలో వేషం ఇచ్చాడు...

అదీ ఒక్కసారిగా 'హీరోయిన్' వేషం... అందునా సుకుమార్ పక్కన??

అప్పటికే సుమారు పదిహేను సంవత్సరాలనించీ సినిమాల్లో నటిస్తూ, చలనచిత్రపరిశ్రమలోసుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకున్నవాడు సుకుమార్? అతను నటించిన సినీమాకి మినిమమ్ గ్యారంటీ వుంటుందని— పరిశ్రమలో ఓ నమ్మకం కూడా లేకపోలేదు. అతను 'డేట్స్' ఇచ్చినపుడే సినిమా తీయచ్చుననుకుంటూ ప్రతిరోజూ అతని ఇంటిముందు కాపలాకాస్తూంటారు, కాస్తున్న నిర్మాతలు?

సుకుమార్ నటించిన సినీమాల్ని చూడకుండా వదిలి పెట్టేది కాదు రేవతి...!

తన అభిమాన హీరో సుకుమార్!

అలాంటి హీరో పక్కన తాను నటించాలన్న వార్త విన్నప్పుడు రేవతి మైమరచి పోయింది. మొట్టమొదటిసారిగా స్టూడియోలో సుకుమార్‌ని కలుసుకున్నప్పుడు ఆ మాటే చెప్పింది.

"మీరంటే నాకు చాలా ఇష్టం! ఇవాళ మీ పక్కన నటించటం నా అదృష్టం!"—అంది.

సుకుమార్, సుకుమారంగానే అరనవ్వు నవ్వేడు... ఆ నవ్వు ఆమెను పులకింపచేసింది. రానురాను ఆ నవ్వు కోసం అతన్ని మరింతగా ఆరాధించడం ప్రారంభిం చింది.

ఆ సినీమా షూటింగ్ జరుగుతున్న రోజుల్లోనే, రేవతి తల్లి మరణించింది. అప్పుడు సుకుమార్ దగ్గరుండీ, ఆవిడకు, దహన సంస్కారాలు జరిపించాడు. రేవతికి ధైర్యంచెప్పి మామూలు మనిషిని చేశాడు... షూటింగ్ లేని రోజుల్లో ఆమెను షికార్లకూ, సినీమా లకూ తీసుకు వెళ్లేవాడు కుమార్... అంతటి పేరు ప్రఖ్యాతులున్న హీరో—తనను అంతగా అభిమానించి చేరదీస్తున్నందుకు రేవతి పొంగిపోయింది.

తనను బుక్ చేసుకోటానికి వచ్చిన ఒకరిద్దరు నిర్మాతలకు రేవతిని పరిచయంచేసి, ఆమెక్కూడా ఆ సినీమాల్లో వేషాలు ఇప్పించాడు... మొదటి సినీమా విడుదల కాబోయే లోపుగా— మరో రెండు సినీమాల్లో ఆమెకు అవకాశం లభించింది.

ఒకరోజున, రేవతి సెట్లో వుండగా— షూటింగ్ చూట్టానికి అమెరికన్ కళాకారుల బృందం వచ్చింది. ఆ బృందానికి నాయకత్వం వహిస్తున్న రాబర్ట్, రేవతి నటనకు ముగ్ధుడయ్యాడు.

"మీలాంటి ఆర్టిస్టు మా డ్రామా ట్రూప్‌లో వుంటే బావుంటుంది?"అన్నాడు ఆమెను అభినందిస్తూ.

అతను తెలుగులో మాట్లాడటం ఆమెకు ఆశ్చర్యం కలిగించింది.

"మీకు తెలుగు వచ్చునా?"—అడిగిందామె.

"కొంచెం...కొంచెం!... నాకు పదేళ్ళ వయస్సు వచ్చేవరకూ ఇండియాలోనే వుండేవాణ్ణి... ఆ తర్వాత 'మా అంకుల్‌తో అమెరికా వెళ్ళిపోయాను... అక్కడే ధియేటర్ ఆర్ట్స్‌లో డిప్లొమా తీసుకున్నాను!"—చెప్పాడు.

ఆ రాత్రి అమెరికన్ కళాకారుల బృందానికి సినీపరిశ్రమలో ప్రముఖులు కొందరు డిన్నర్ ఏర్పాటు చేశారు.

డిన్నర్‌లో తన పక్కన కూర్చున్న రేవతిని రాబర్ట్ అడిగేడు—

"ఒక పిక్చర్‌లో యాక్ట్ చేస్తే మీకు 'రెమ్యూన

**తనను బుక్ చేసుకోటానికి వచ్చిన ఒకరిద్దరు నిర్మాతలకు రేవతిని పరిచయం చేసి, ఆమెక్కూడా ఆ సినిమాల్లో వేషాలు ఇప్పించాడు...మొదటి సినిమా విడుదల కాబోయే లోపుగా— మరో రెండు సినిమాల్లోఅవకాశం లభించింది.**

రేషన్' ఏ మాత్రం ఇస్తారు?'

చెప్పింది రేవతి...

"మీరు నాతో అమెరికా వచ్చేయకూడదూ?"— కొన్ని క్షణాల తర్వాత రాబర్ట్ అడిగాడు.

రేవతి ఆశ్చర్యంగా చూసింది అతని వైపు.

"మీకు అభ్యంతరం లేకపోతేనే!... నాకింకా మేరేజ్ కాలేదు... మీకూ కాలేదని తెలుసుకున్నాను... మీరిష్టపడితే...నేను...మిమ్మల్ని మేరేజ్ చేసుకుంటాను!"

ఆ ప్రశ్నకు రేవతి త్రుళ్ళిపడలేదు... ఆలోచనలో పడింది... అంతలో రాబర్ట్ మళ్ళీ అన్నాడు—

"న్యూయార్క్ దగ్గర ఓ టౌన్‌లో నాకు పెద్ద థియేటర్ ఒకటుంది... అందులో ప్రతిరోజూ నాటక ప్రదర్శనలుంటాయి... మీరు నాతో వుంటే— మరి కొన్ని కొత్త నాటకాలు ప్రదర్శించవచ్చు!..."

"అలాగే!... నాకభ్యంతరంలేదు!"—వెంటనే తన నిర్ణయాన్ని తెలియచేసింది రేవతి.

"థాంక్యూ!... నేను అమెరికా వెళ్ళగానే—మీరు అక్కడకు రావటానికి ఏర్పాట్లు చేస్తాను..." ఉత్సాహం గా చెప్పాడు.

"కానీ... మన మేరేజ్ ఇక్కడే జరగాలి!"—

"ఇక్కడా?"

"అవును! ఇక్కడే!... మీకు అభ్యంతరం లేకపోతే రేపే 'రిజిస్టర్డ్ మేరేజ్' చేసుకుందాం!"— చెప్పింది రేవతి...

ఆమె నిర్ణయానికి తన అంగీకారాన్ని తెలియ చేశాడు రాబర్ట్...

మర్నాడే అతి నిరాడంబరంగా వాళ్ళ పెళ్ళి జరిగిపోయింది. ఆ తర్వాత, ఇండియాలో రాబర్ట్ పర్యటన, రేవతితో హనీమూన్‌గా మారిపోయింది...!

మూడు నెలల వ్యవధిలో— తాను ఒప్పుకున్న రెండు సినీమాలూ పూర్తి చేసి రేవతి అమెరికా వెళ్ళి పోయింది...

మళ్లీ ఇరవై సంవత్సరాల తర్వాత—

ఇప్పుడిలా ఇండియాకు వచ్చింది... అయితే అప్పటికీ ఇప్పటికీ ఒక్కటే తేడా!... అపుడు తన భర్త రాబర్ట్‌తో వెళ్లింది... ఇప్పుడు తన కూతురు 'డాలీ'తో వచ్చింది...

తన ఏకైక సంతానం డాలీ... తన కలలకు ప్రతిరూపంగా, తన భవిష్యత్తుకు వారసురాలిగా డాలీని పెంచుకుంది... సంగీతం నేర్పించింది... భారతీయ నృత్యంలో ప్రావీణ్యురాలిని చేసింది!...

ఇరవై సంవత్సరాల క్రితం అనుకోకుండా తనకు వచ్చినట్టే ఇప్పుడు తన డాలీకి కూడా అవకాశం వచ్చింది!

అమెరికాలో వుంటున్న తన బంధువుల్ని చూట్టా నికి వచ్చిన ప్రముఖ దర్శకుడు గుర్నాధం— ఓ రోజున రాబర్ట్ థియేటర్లో డాలీ నృత్యాన్ని చూశాడు... ఆమె అందచందాలకూ, అభినయానికీ పొంగిపోయిన గుర్నా ధం, ఆమె 'తెలుగుపిల్ల'అని తెలుసుకున్న తర్వాత మరింత ముచ్చటపడి పోయాడు...

నృత్య ప్రదర్శన ముగిసిన తర్వాత— రేవతిని కలుసుకుని పరిచయం చేసుకున్నాడు...

'డాలీ' వంటి టాలెంట్ కలిగిన ఆర్టిస్టు ఈనాటి



సినిమా పరిశ్రమకు కావాలన్నాడు. రేవతి ఇష్టపడితే— తాను తీయబోతున్న నృత్యప్రధానమైన చిత్రంలో డాలీకి వేషం— అందునా హీరోయిన్ వేషం ఇస్తానన్నాడు...

రేవతి ఒక్కనిమిషం ఆలోచనలో పడింది...

ఒకప్పుడు తాను సినిమా హీరోయిన్‌గా పేరు ప్రఖ్యాతులు గడించుకోవాలనుకుంది... కానీ తప్పని సరి పరిస్థితుల్లో— రాబర్ట్‌ని పెళ్ళి చేసుకుని— ఇండియా వదిలి పెట్టి వచ్చేసింది...

ఇప్పుడు మళ్ళీ అలాంటి అవకాశమే తన డాలీకి రాబోతోంది... అదృష్టంబావుంటే— డాలీ హీరోయిన్‌గా మంచిపేరు తెచ్చుకుంటే— ఇంక ఇండియాలోనే స్థిరపడిపోవచ్చు...! తనను ఎంతగానో ప్రేమించి పెళ్ళి చేసుకున్న రాబర్ట్ చనిపోయి అప్పుడే అయిదేళ్ళయి పోతోంది... థియేటర్ మీద వస్తున్న అద్దెతోటే— కూతురు నృత్య ప్రదర్శనల వల్ల వస్తున్న సంపాదనతోటే ఈ అయిదేళ్ళనించీ ఎలాగో నెట్టుకొస్తోంది!...

రేపెప్పుడో 'డాలీ'కి పెళ్ళిచేయాలి!... అందుకు డబ్బు కావాలి!... పైగా డాలీకి కూడా సినిమాల్లో చేరాలని కోరిగ్గా వుంది!...

అందుకే— ఆ ఆలోచనతోటే గుర్నాధానికి మాట ఇచ్చింది... తన డాలీని సినిమాల్లో ప్రవేశ పెట్టేందుకు తన సుముఖతను వ్యక్తం చేసింది.

"షూటింగ్ షెడ్యూలు ప్లాన్ చేసుకున్న తర్వాత తెలియ చేస్తాను... మీ అమ్మాయిని తీసుకుని మీరు కూడా రావచ్చు... అందుకు నేనే స్వయంగా 'వీసా' ఏర్పాట్లు చూస్తాను!" అన్నాడు గుర్నాధం రేవతి దగ్గర్నించి ఎడ్రస్సూ, ఇతర వివరాలూ తీసుకుంటూ.

నాలుగు నెలలు తిరక్కుండానే— గుర్నాధం నించి డాలీకి పిలుపు రానే వచ్చింది...

అందుకే— డాలీతో మళ్ళీ ఇండియా కొచ్చింది రేవతి!!

* * *

"ఇక్కడ మీకు సౌకర్యంగా వుందా?"— రేవతి వుంటున్న హోటల్ రూంలోకి అడుగు పెడుతూనే ప్రశ్నించాడు గుర్నాధం.

"ఓయస్! ఈ హోటల్ చాలా బావుంది!"— చెప్పింది రేవతి.

"సాయంత్రం స్టోరీ రైటర్ వచ్చి, అమ్మాయికి కథ చెప్తాడు. రేపటినించీ షూటింగ్ ప్రారంభం... పొద్దున్న ఎనిమిదయ్యేసరికి కారు పంపిస్తాను!"— అన్నాడు గుర్నాధం అక్కడే సోఫాలో కూర్చుంటూ...

తల్లి పక్కనే కూర్చున్న డాలీ— ఏదో మేగజైన్ తిరగేస్తోంది.

"షూటింగ్ ఎన్ని రోజులుంటుంది?"— అడిగింది రేవతి.

"అమ్మాయి వర్కు పది రోజుల్లో పూర్తయి పోతుంది!"

"పిక్చర్లో హీరో ఎవరూ?"— కొన్ని క్షణాలతర్వాత మళ్ళీ ప్రశ్నించింది.

"సుకుమార్ అనీ..."

రేవతి ఉలిక్కిపడింది

"సుకుమారా?!"

"అవును! మీరు బహుశా అతని పేరు వినే వుంటారు... ఇప్పటికప్పుడే రెండు వందలకు పైగా సినిమాల్లో యాక్ట్ చేశాడు."

"అంటే... ఇరవై యేళ్ళ క్రితం 'కొంటెమొగుడు' సినిమాలో—" గుర్తు చేసుకుంటూ అన్నది రేవతి.

"అవునవును!... అందులోకూడా అతనే హీరో అని జ్ఞాపకం!... అప్పటికి నేనింకా ఈ ఫీల్డ్‌లోకి రాలేదు లెండి.... కానీ సుకుమార్ ఇండస్ట్రీకొచ్చి ముప్పయ్యేళ్ళు దాటి పోయింది!"

రేవతి ముఖంలో రంగులు మారి పోయాయి... ఆమె కళ్ళు ఎర్రబడ్డాయి...

"సుకుమార్ పక్కన మా డాలీ యాక్ట్ చేయటానికి వీల్లేదు గుర్నాధం గారూ!"— అంది రేవతి హఠాత్తుగా.

మేగజైన్ తిరగేస్తున్న డాలీ— తల్లివైపు అయోమయంగా చూసింది... గుర్నాధం మాత్రం ఖంగారు పడలేదు... ముసి ముసిగా నవ్వుతూ చెప్పాడు—

"ఏభైఏళ్ళు పైబడ్డవాని పక్కన హీరోయిన్‌గా నటించటం ఏమిటని ఆలోచిస్తున్నారు కాబోలు...! మీకు తెలీదు అంత వయసొచ్చినా, సుకుమార్ విగ్గు పెట్టుకుంటే— కాలేజీ స్టూడెంట్‌లా కనిపిస్తారు... అసలు ఆయనతో పిక్చర్ ఎనౌన్స్ చేస్తే చాలు— రైట్స్ కొనుక్కునేటందుకు డిస్ట్రిబ్యూటర్లు ముందే వచ్చి లైన్లో నిలబడతారు!"

"కావచ్చు! కానీ అతని పక్కన హీరోయిన్‌గా మా బేబీని యాక్ట్ చేయనివ్వను"— అదే తన నిర్ణయం అన్నట్టుగా మరింత దృఢంగా చెప్పింది రేవతి.

ఈసారి కొంచెం ఇబ్బందిలో పడ్డాడు గుర్నాధం.


"మీరెందుకు అలా అంటున్నారో నాకు అర్థం కావటం లేదు... ఆయన పక్కన హీరోయిన్ వేషం వెయ్యాలని— ఫీల్డులో వుంటున్న అమ్మాయిలు ఎందరో కలలు కంటూంటారు... ఆయనతో నటిస్తే చాలు— తమకెంతో ఫ్యూచర్ వుంటుందని ఆర్టిస్టు లంతా భావిస్తారు... అలాంటిది మీరు..."

ఇంకా గుర్నాధం ఏదో చెప్పబోతుండగా— మధ్యలోనే త్రుంచేస్తూ అన్నది రేవతి—

"ప్లీజ్! ఇంకేం చెప్పకండి! అయన మహానటుడే కావచ్చు. ఆయనతో నటిస్తేనే చాలు జన్మ ధన్యమని ఎందరో అనుకోవచ్చు... అంత మాత్రంచేత నా నిర్ణయాన్ని మార్చుకోలేను..."

ఆమె ముఖ కవళికల్లో పేరుకుంటున్న తీవ్రతనూ— మాటల్లో ధ్వనిస్తున్న ఆవేశాన్నీ చూసి ఇరుకున పడ్డాడు గుర్నాధం...

"తీరా రేపట్నించి షూటింగ్ ప్రారంభిస్తూంటే ఈ చివరి నిముషంలో మీరు ఇలా ప్రాబ్లం తీసుకొస్తే ఎట్లా



**ఉత్తరం**


'పోస్ట్' అంటూ ఉత్తరాన్ని శేషయ్య కాళ్ళమీద వేశాడు పోస్ట్ మాన్

"ఇదేంటయ్యా ఉత్తరాన్ని కాళ్ళమీద వేస్తావు... చిరాకు పడ్డాడు శేషయ్య.

"శేషయ్యగారి పాదపద్మములకు అని వుంది మరి" తక్కున అని వెళ్ళిపోయాడ పోస్ట్‌మాన్.

—డి.సీతాదేవి (తెనాలి)

**అందరి కోసం** AVM



మేడం?"—అడిగాడు.

"నిజమే! మీకు ఇబ్బంది కలిగించాం... క్షమించండి.. మీ పిక్చర్‌లో హీరో సుకుమార్ అనే విషయాన్ని మీరు నాకు అమెరికాలోనే చెప్పివుంటే మేం ఇక్కడకు వచ్చే వాళ్ళమే కాదు!"

"ఇంతకీ మీకు సుకుమార్ తెలుసా?... ఇలాంటి నిర్ణయానికి ఇంత హఠాత్తుగా మీరెందుకొచ్చారో తెలుసుకోవచ్చా?"—అడిగాడు మళ్ళీ.

"ఇరవై సంవత్సరాల క్రితం నేను సుకుమార్‌తో యాక్ట్ చేశాను... ఒకటి కాదు... రెండు సినిమాల్లో అతని పక్కన హీరోయిన్‌గా నటించాను!"

"అలాగా....అయితే?"—

"ఇప్పుడు మళ్ళీ నా కూతురుకూడా అతని హీరోయిన్‌గా నటించటం ఇష్టం లేదు... నేను భరించలేను... ఇంకేం అడగద్దు... దయవుంచి మా తిరుగు ప్రయాణానికి ఏర్పాట్లు చేసిపెట్టండి!... ఇంతవరకూ మావల్ల మీకెంత ఖర్చయిందో చెప్తే— అదంతా ఇచ్చేస్తాను!"

రేవతి ఆకస్మిక నిర్ణయానికి అర్థం కాక పోయినా ఆమె నిర్ణయం మార్చటం కుదరదని తెలుసుకున్న గుర్నాథం నిరాశగా నిట్టూర్చాడు.

* * *

"మమ్మీ! నన్ను హీరోయిన్ని చేయాలని ఎంతో ఆశపడ్డావ్... తీరా ఇప్పుడు అవకాశం వస్తే క్యాన్సిల్ చేశావ్?"— నిరాశను పట్టలేనంతగా డాలీ అడిగింది.

"నీకూ నాకూ ఒక్కడే హీరో కావటం సాధ్యం లేదు... ఇంతకు మించి మరేం చెప్పలేను..."

ఆ సమాధానం డాలీకి తృప్తినివ్వలేదు..... ఇంకా ఏదో అడగాలనుకుంది.... కానీ ఆ పరిస్థితిలో— తన తల్లి మరేం చెప్పదని ఆమెకు తెలుసు..,

రేవతి కళ్ళు మూసుకుంది...

మూసుకున్న ఆ కళ్ళ వెనకాల— తాను డాలీకి చెప్పలేని గతం రీలుగా కదిలింది...

ఇరవైఏళ్ళ క్రితంనాటి ఆ గతంలో—

అప్పుడు—

తాను నటిస్తున్న మొదటి చిత్రం తాలూకు షూటింగ్ దాదాపు పూర్తయి పోయింది... ఒకే ఒక పాట చిత్రీకరణ మిగిలి వుంటే దానికోసం, తనూ సుకుమార్ ఊటీ వచ్చారు.

ఆ రోజురాత్రి సుకుమార్ అన్నాడు—

"నీకు అభ్యంతరం లేకపోతే— నిన్ను 'మేరేజ్' చేసుకోవాలనుకుంటున్నాను!"

షాకైపోయింది తను.

ఆ ఆనందంలో— తన సర్వస్వాన్ని అతనికి అర్పించుకుంది...

రోజులు గడిచి పోయాయి... వారాలు దొర్లి పోయాయి.

ఈలోగా ఒకటి రెండుసార్లు— పెళ్ళి ప్రస్తావన తెచ్చింది కూడా...

"కొంచెం ఓపిక పట్టు డార్లింగ్...! మరో రెండు మూడు పిక్చర్స్‌లో పని చేసి మనం స్థిరపడితే బావుంటుంది...! ఈలోగా తొందరేమొచ్చింది?" అన్నాడు సుకుమార్.

అన్నట్టుగానే— ఒకరిద్దరు నిర్మాతలకు తనను పరిచయం చేసి వేషాలు ఇప్పించాడు. అలా తను అతనికి మరింత దగ్గరయింది...

తొందరలేదని సుకుమార్ అంటున్నా తొందరపడక తప్పలేదు.

ఒక రోజున... తాను తల్లి కాబోతోందన్న నిజం తెలుసుకున్న రోజున ఆత్రంగా అతన్ని కలుసుకుని అడిగింది.

"నీతో పెళ్ళి మా వాళ్ళకు ఇష్టంలేదు!"—అన్నాడు అతను ఆ విషయాన్ని ఫోన్‌లో— అంతకు ముందు ఏదీ జరగనట్టుగా.

అప్పుడు తను భయంతో వణికి పోయింది.



## అనుమానం

హిందీ అర్థం కాని హిరణ్యరావు హిందీ సినిమాకి వచ్చి అర్థంకాక బోరు కొట్టడంతో మాటి మాటికీ ఎప్పుడయిపోతుందా అని చేతివాచీ వంక చూసుకుంటు న్నాడు.

అది చూసిన ప్రక్కసీటు లోని కోటయ్య—

"మాయదారి గడి యారం.. ఎవరు పట్టుకుపోతారని.. వెధవది పక్కనున్న వాళ్ళమీద అనుమానం కాకపోతే" అంటూ విసుక్కున్నాడు.

—కవిమిత్ర (కొత్తరెడ్డిపాలెం)

"ఎందుకని...?" శక్తిని కూడదీసుకుంటూ, అక్షరాలు తడబడుతుండగా ప్రశ్నించింది.

"సినిమాల్లో నటించే ఆడవాళ్ళవల్ల సదభిప్రాయం లేదు!"

ఆ సమాధానం విన్న తను త్రుళ్ళి పడింది...

"[illegible]... మా వాళ్ళ[illegible] ఇష్టంగా వాళ్ళు నాకు వేరే సంబంధం చూశారు!" వెంటనే మళ్ళీ అన్నాడు సుకుమార్.

ఆ షాక్ నుంచి తేరుకుని చూసేలోగానే— సుకుమార్ అక్కణ్ణించి వెళ్ళిపోయాడు.

అంతవరకూ— ఆ క్షణం వరకూ అతన్ని ఎంత గానో ఆరాధించిన తనకు ఆ క్షణంలో అసహ్యం వేసింది.

'ఇంక తనేం చెయ్యాలి?...'

ఆమె ఆలోచనకు ఓ రూపం ఏర్పడే లోపలే— తన అదృష్టవశాత్తూ అమెరికన్ కళాకారుల బృందం రావటం, ఆ బృందాన్ని తీసుకొచ్చిన రాబర్ట్ తనను పెళ్ళి చేసుకుని అమెరికా తీసుకు పోవటం— అంతా విచిత్రంగా జరిగిపోయింది....

ఏడు నెలలు నిండకుండానే తాను డాలీని ప్రసవిస్తే— 'ప్రిమెచూర్ డెలివరీ' అని సరిపెట్టుకున్న తన భర్త సహృదయతకి పొంగిపోవాలో, భయంకరమైన నిజాన్ని దాచిపెట్టి ఆ మంచి వ్యక్తిని వంచించిన తన మరుగుజ్జు సంస్కారానికి కృంగి పోవాలో అర్థం కాలేదు రేవతికి!!

